# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా నిర్దేశాలయము, అమరావతి, ఇబ్రహీంపట్నం

## పాలసీదారులకు మరియు డి.డి.ఓ.లకు ముఖ్య సూచనలు

> - Submission of Proposal form is mandatory
> - No Proposal - No Insurance Risk
> - DDO is solely responsible for above items

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ రాష్ట్ర ప్రభుత్వ, పంచాయితీరాజ్ మరియు మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం తరపున జీవిత బీమా సేవలను అందిస్తున్నది. పాలసీదారులకు మరింత చేరువ కావడానికి క్రింది సమాచారము తెలియచేయడమైనది.

**పాలసీలు పొందడం :**

(21) నుండి (55) సంవత్సరముల వయస్సు కలిగిన ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగం పొంది మొదటి నెల జీతం డ్రా చేయు వారితో సహా ఈ శాఖ జారీ చేయు పాలసీలు పొందుటకు అర్హులు. అందుకు వారు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 36, ఆర్థిక (Admn.DI&IF) శాఖ, తేది: 05-03-2016 ప్రకారం దిగువ చూపిన విధముగా మూలవేతనాలకు లోబడి తప్పనిసరిగా నెలసరి ప్రీమియం జీతాల నుంచి తగ్గింపు చేసి, అట్టి తగ్గింపు చేసిన ప్రీమియం వివరాలతో కూడిన ప్రతిపాదనను డి.డి.ఓ. గారితో ధృవీకరింపచేసి సంబంధిత జిల్లా బీమా కార్యాలయములకు బాండు జారీ నిమిత్తము పంపవలెను.

| 2015, ఆర్.పి.యస్. ప్రకారం Pay Slabs | నెలసరి ప్రీమియం |
|---|---|
| రూ. 13000 నుంచి రూ. 16400 వరకు | రూ. 500/- |
| రూ. 16401 నుంచి రూ. 21230 వరకు | రూ. 650/- |
| రూ. 21231 నుంచి రూ. 28940 వరకు | రూ. 850/- |
| రూ. 28941 నుంచి రూ. 35120 వరకు | రూ. 1150/- |
| రూ. 35121 నుంచి రూ. 49870 వరకు | రూ. 1400/- |
| రూ. 49871 నుంచి ఆ పైన | రూ. 2000/- |

ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 26, ఆర్థిక మరియు ప్రణాళిక (అ.వి.II) శాఖ, తేది : 22-02-1995 ప్రకారం ఉద్యోగి తన అభీష్టం ప్రకారం వారి ఆరోగ్య చరిత్రకు లోబడి Pay లో 20% వరకు ప్రీమియం చెల్లించవచ్చు. ప్రీమియం పెంపుదల చేసి ప్రతిపాదన సమర్పించనిచో మరణించినప్పుడు INSURANCE RISK కవర్ చేయబడదు. ప్రస్తుతం పాలసీలు ఉండి ప్రీమియం పెంచినప్పుడు కూడా పెంచిన మొత్తానికి అనుగుణంగా ప్రతిపాదనలు నిర్బంధంగా సమర్పించాలి. ఆ విధముగా జరగనప్పుడు బీమా అనేది ప్రతిపాదకునికి ఈ శాఖకు మధ్య జరిగే కాంట్రాక్టు కనుక మెచ్యూరిటీ / మరణము సంభవించినప్పుడు బీమా ప్రయోజనములు నష్టపోవలసి వస్తుంది.

మరియు పై ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 36లోని 9వ పేరా ప్రకారం Pay Slab లను అనుసరించి ఉద్యోగుల వేతనాల నుంచి ప్రీమియము రికవరీ చెయ్యడం, ప్రతిపాదనలు ధృవీకరించి వెంటనే జిల్లా బీమా కార్యాలయాలకు పంపడం సంబంధిత డి.డి.ఓ.ల ప్రాథమిక బాధ్యత. అటుల చేయని యెడల సదరు ప్రీమియంను అనధికృత మొత్తముగా పరిగణిస్తూ రిస్క్ గాని, బీమా మొత్తం గాని, వడ్డీ గాని, బోనస్ గాని చెల్లించబడదు.

**ఋణములు :**

పాలసీ సరెండర్ విలువలో 90% మరియు ప్రకటిత బోనస్ మేరకు ఋణాలు మంజూరు చేయబడతాయి. ఈ ఋణాలను అసలు + వడ్డీతో సులభ వాయిదాలతో (12 నుండి 48 నెలలు) వేతనాల నుంచి చెల్లింపు చేయవచ్చు.

**క్లైయిములు :**

పాలసీ మెచ్యూరిటీ అయిన పిదప పాలసీ బాండ్లు జతచేస్తూ క్లైయిము దరఖాస్తు పూర్తిచేసి, డి.డి.ఓ. గారి ధృవీకరణతో జిల్లా బీమా కార్యాలయానికి పంపిన అనంతరం హామీ ఇచ్చిన బీమా మొత్తం ప్రకటిత బోనస్‌తో కలిపి పాలసీదారునికి చెల్లించబడును. పాలసీదారుడు మరణించినట్లైతే, పాలసీ బాండ్లు జతచేస్తూ నామినీ నిర్ణీత దరఖాస్తు ఫారం పూర్తిచేసి సంబంధిత డి.డి.ఓ. గారితో ధృవీకరింపచేసి మరణ ధృవపత్రము Legal Heir Certificate, Department Information Letter సంబంధిత జిల్లా బీమా కార్యాలయములో సమర్పించవలెను.

మంజూరైన ఋణములు మరియు క్లెయిము మొత్తములు Online Payment ద్వారా నేరుగా సంబంధిత బ్యాంకు ఖాతాకు జమచేయబడును. అందు నిమిత్తం బ్యాంకు ఖాతా వివరములు గల Passbook మొదటి పేజీ జిరాక్సు ప్రతిని దరఖాస్తుతో తప్పనిసరిగా జతచేయవలెను.

## పాలసీదారుల / DDO లు తప్పనిసరిగా పాటించవలసిన సూచనలు :

1. ఎ.పి.జి.యల్.ఐ. నెలసరి షెడ్యూలు నందు సరైన పాలసీ సంఖ్యను నమోదు చేయవలెను.
2. ఉద్యోగి సర్వీసు పుస్తకంలో మొదటి పేజీ నందు పాలసీ సంఖ్య విధిగా నమోదు చేయవలెను.
3. ప్రీమియం పెంచిన ప్రతిసారి ప్రతిపాదన పత్రము నింపి డి.డి.ఓ.తో ధృవీకరింపచేసి సంబంధిత జిల్లా బీమా కార్యాలయములో సమర్పించి బాండులను పొందవలెను.
4. www.apgli.ap.gov.in నందు Annual Slip ను తరచుగా పరిశీలిస్తూ Missing Credits ఉన్నట్లయితే సంబంధిత జిల్లా బీమా కార్యాలయాన్ని సంప్రదించి సరిచేయించుకోవచ్చు.
5. ప్రతిపాదన పత్రములోని 12,13 మరియు 14 ప్రశ్నలలో వాస్తవాలు మాత్రమే తెలియచేయాలి.
6. ప్రతిపాదన సకాలంలో సేకరించి ఈ శాఖకు సమర్పించి పాలసీ పట్టా పొందనిచో అట్టి సందర్భములలో ఏమైనా న్యాయపరమైన చిక్కులు భవిష్యత్తులో ఏర్పడినట్లైతే సదరు డి.డి.ఓ. వారే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. మరియు అట్లాంటి సందర్భములలో ఈ బీమా శాఖ ఎలాంటి ఆర్థిక భారం వహించదు.
7. పాలసీదారులు తమ పాలసీ సంఖ్యను ఎ.పి.జి.యల్.ఐ. పేరుతో తమ ఫోన్ బుక్ నందు Save చేసుకున్నట్లయితే, వారి రిఫరెన్సు నిమిత్తం అనుకూలంగా ఉంటుంది. ఉత్తర ప్రత్యుత్తరము సమయములో పాలసీదారుని పేరు, పాలసీ నెం., పుట్టిన తేది తప్పనిసరిగా పేర్కొనవలెను.

## పాలసీదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు :

1. ఎండోమెంట్ పాలసీలలో ఆసియాలోనే అత్యధికంగా ప్రతి రూ.1000/-కి రూ. 100/- వార్షిక బోనస్.
2. చెల్లించిన ప్రీమియం పైన, మెచ్యూరిటీ మొత్తం పైన ఆదాయపు పన్ను చట్టం 80 (సి) మినహాయింపు కలదు.
3. ఈ బీమా పాలసీలు తాకట్టు పెట్టడానికి వీలుపడదు. డిక్రీల నుంచి మినహాయింపు కలదు.
4. పాలసీలు పొందడానికి వైద్య పరీక్షలు అవసరం లేదు. పాలసీదారులు నిర్బంధ ప్రీమియం కంటే అధికంగా వారి అభీష్టం మేర 20% వరకు ప్రీమియం చెల్లించుచున్న సందర్భాలలో మాత్రం వైద్య ధృవపత్రాలు అవసరం.
5. పాలసీలపై తక్కువ వడ్డీతో, సులభ వాయిదాలలో ఋణ సదుపాయం కలదు.
6. ఏ.పి.జి.యల్.ఐ. ఫండ్ రూల్సు రూల్ 31 ప్రకారం నామినేషన్ సదుపాయం కలదు.
7. పాలసీదారుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన www.apgli.ap.gov.in వెబ్ సైట్ నందు ప్రతిపాదన పత్రము ఋణ / క్లెయిము దరఖాస్తులు, నామినేషన్ ఫారం వంటి తదితర శాఖీయ పత్రాలు పాలసీ బాండ్లతో సహా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. పాలసీల సంఖ్య వాటి వివరములు, సమర్పించిన దరఖాస్తుల ప్రస్తుత పరిస్థితి తెలుసుకోవచ్చు. పాలసీ సంఖ్య మరచిపోయినట్లైతే పుట్టిన తేదీ, తండ్రి పేరు వివరాలతో పాలసీ సంఖ్యను తెలుసుకోవచ్చు.

## హెల్ప్ డెస్క్ :

పాలసీదారులు / డి.డి.ఓ.లు సలహాలు, సందేహాల నివారణకు సంబంధిత జిల్లా బీమాధికారి వారిని నేరుగా / ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. జిల్లా బీమాధికారుల ఫోన్ వివరములు ఈ శాఖ వెబ్ సైట్ నుంచి పొందవచ్చును.

*పై సూచనలు తు.చ. తప్పక పాటిస్తూ, మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించవలసినదిగా పాలసీదారులను / డి.డి.ఓ. లను కోరడమైనది.*

సం / /
**బి. కన్నారావు** ఎం.ఏ
సంచాలకులు
బీమా నిర్దేశాలయము,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

Scanned by CamScanner

# Govt of Andhra Pradesh, Dist. insurance office : Guntur

Date : 03/01/2020

Letter No : 2202/ H.(?)/ November/ 2019

To

The HM ZP HIGH SCHOOL BRAMANAPALLI -- BRAHMANAPALLI

Sir / Madam ,

Sub : AINGLID -For High premium- Low proposal cases Submission of proposal forms - requested - Regarding.

Ref : 1.G.O.Ms.No.368, Finance and Planning(FW Admn.II)Dept.,Dated:15-11-1994

2.G.O.(P).No.423, Finance(Admn.II)Dept.,Dated:29-11-2005

3.G.O.Ms.No.231,Finance(Admn.II)Dept.,Dated:28-06-2010

***Attention: Drawing and Disbursing officer concerned***

With reference to the above, I am to state that in terms of orders issued vide references 1st to 3rd cited, the DDOs are solely responsible to obtain requisite proposal forms after recovery of 1st and revised premium from the salary of employees who are within the insurable age of 21-55 years. submit the same to Insurance Department and obtain policy bonds. But you have not submitted proposal forms for issue of additional policies in favour of the following employees, from whom the premium is being recovered in excess of the the policies held by them:

| S.No. | Policy No. | Employee Name | Policy issued for Premium | Premium Received | Proposal form required |
|---|---|---|---|---|---|
| 1 | L2208934 | T Kondala Rao | 450 | 1,150 | 700 |

The above action of yours is against the government orders causing financial loss to the said employeess. In the event of Maturity/Death, the risk of insurance is not covered and the said amounts would be treated as unauthorised. Please note that if the employee is aggrieved from the insurance benefits due to non submission of proposal forms and approaches for legal action, you will be wholly responsible for it.

I therefore request you kindly arrange to get the requisite proposal forms duly filled in attested and forward the same to this office along with a covering letter with in (10) days, so as to enable this office to issue additional policies for the remaining amount. Kindly furnish reasons for delay.

Yours faithfully,

District Insurance Officer

**Note:** *Above statement is electronically generated, hence signature is not required.*

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా పాలసీదారులు ఈ క్రింది పేర్కొన్న ముఖ్య వివరములు గమనించి వారు ఈ కార్యాలయము నుండి యింకా మెరుగైన సేవలు పొందవలసినదిగ కోరటమైనది.

**1. పాలసీలు పొందుటకు ప్రతిపాదన (Proposal) ఫారము సమర్పించుట:-**

చందాదారు మొదటిసారి గాని లేక తదుపరి **ప్రీమియము పెంచిన ప్రతిసారి తప్పకుండా ప్రతిపాదన ఫారము** (53) సంవత్సరముల వయస్సు ముందే సంబంధిత జిల్లా బీమా కార్యాలయములో నేరుగా గాని లేక వారి కార్యాలయము ద్వారా గాని సమర్పించి మొదటి పాలసీ లేదా అదనపు పాలసీ పొంద వలసియున్నది.

ప్రపోజల్ ఫారము సమర్పించ కుండా ప్రీమియము కట్టిననూ లేక తదుపరి ప్రీమియము పెంచిననూ, అట్టి మొత్తములకు ఏ విధమైన రిస్కు కవరేజి గాని ఆర్థిక లాభము గాని వుండదు. అలా కట్టిన మొత్తములను అనధికార మొత్తముల క్రింద పరిగణించబడును.

**2. వయోపరిమితి:-**

ఈ స్కీములో జేరుటకు (20) సంవత్సరముల నిండి (53) సంవత్సరముల వయస్సు లోపు ఉన్న వారే అర్హులు. ప్రీమియము (53) సంవత్సరముల ముందు కట్టిననూ ప్రపోజల్ ఫారము (53) సంవత్సరముల వయస్సు దాటిన పిదప సమర్పించినచో అది అంగీకరించబడదు. పాలసీ పట్టా జారీ చేయుటకు కుదరదు.

**3. ఋణము:-** చందాదారులకు అతి తక్కువ సాధారణ వడ్డీ రేటుతో ఋణములు మంజూరు చేయబడును.

**4. క్లైమ్ చెల్లింపులు:-** పాలసీ పరిణితి (Maturity) అయిన పిదప లేక పాలసీదారు మరణించిన సందర్భములో, పాలసీ చెల్లింపులు తేలికగా పరిష్కరించ బడును.

**5. బోనస్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా శాఖ చందాదారులకు ఏ ఇతర బీమా శాఖ ఇవ్వని అత్యధిక బోనస్ రేటు ఇవ్వడం జరుగుచున్నది.

**6. ఇన్‌కమ్ టాక్సు రిబేట్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా పాలసీ చందాలు (ప్రీమియము) సెక్షన్ 80(సి) క్రింద ఇన్‌కమ్ టాక్సు రిబేటు కలదు.

**7. అత్యధిక (మ్యాక్జిమమ్) ప్రీమియము:-**

చందాదారులు వారికి ఇష్టమైనచో ప్రీమియము అత్యధికంగా వారి ప్రస్తుత బేసిక్ పే మీద 20% వరకు ప్రీమియము (అన్ని పాలసీల ప్రీమియము కలిపి) చెల్లించ వచ్చును.

**8. డి.డి.ఓ. వారి బాధ్యత:-**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి.ఓ. వారు ఇన్సూరెన్సుకి అర్హులు అయిన సిబ్బంది, అనగా (1) సంవత్సరం సర్వీసు పూర్తి అయిన మరియు (21) సంవత్సరముల నుండి (53) సంవత్సరముల లోపు వయస్సు ఉన్న ఉద్యోగులందరి జీత భత్యముల నుండి ఎ.పి.జి.యల్.ఐ. ప్రీమియం తప్పని సరిగా షెడ్యూల్సు ద్వారా మినహాయించ వలసి ఉన్నది. ప్రీమియము రికవరి అయిన పిదప గానీ ప్రీమియము పెంచిన పిదప గానీ సిబ్బందిచే పూరించి యిచ్చిన ప్రపోజలు ఫారములు సంబంధిత జిల్లా బీమా కార్యాలయమునకు, పాలసీ బాండ్లు కొరకు పంపవలసి ఉన్నది.

**9. వెబ్‌సైట్:-** చందాదారుల సౌలభ్యము కొరకు ఆంధ్రప్రదేశ్ బీమా శాఖ వెబ్‌సైట్ ఈ క్రింది చిరునామాతో ప్రారంభించ బడినది.

www.apgli.ap.gov.in

చందాదారులు వారి పాలసీ మరియు ప్రీమియము వివరములే కాకుండా, ఇంకనూ వారికి అవసరమైన ప్రపోజల్ ఫారము/ఋణము/క్లైమ్ ఫారములు డౌన్ లోడ్ చేసుకొనుటకు సౌకర్యము కలదు.

**10. యస్.యం.యస్. (S.M.S.) Alerts :-**

ప్రస్తుతము డిపార్టుమెంటు చందాదారులకు పాలసీ జారీలో మరియు ఋణము/క్లైము మంజూరు విషయంలో యస్.యం.యస్ (S.M.S.) Alerts మరియు ఆన్‌లైన్ పేమెంటు ప్రయత్నములు చేయుచున్నందున, చందాదారులు ఈ క్రింది వివరములు వారి ప్రపోజల్ ఫారము/ఋణము మరియు క్లైమ్ ఫారములలో పొందు పరచి సంబంధిత జిల్లా బీమా కార్యాలయమునకు తెలియజేయవలసినదిగ కోరటమైనది.

1. **బ్యాంకు పేరు**
2. **బ్రాంచి**
3. **బ్యాంకు ఖాతా నెంబరు** (Bank Account Number) **(బ్యాంకు పాసు బుక్ మొదటి పేజి కాపీ జత చేయగలరు)**
4. **ఐ.ఎఫ్.యస్.సి. కోడ్** (IFSC Code)
5. **యం.ఐ.సి.ఆర్. నెంబరు** (MICR Number)
6. **మొబైల్ నెంబరు** (Mobile Number)

**ముఖ్య గమనిక :-** ప్రభుత్వం వారు (53) సంవత్సరముల వయస్సు దాటి, ప్రీమియము (53) సంవత్సరములు దాటక ముందు నుండి కట్టి, యింకా సర్వీసులో ఉన్న ఉద్యోగులకు ప్రపోజలు ఫారములు యిచ్చి, పాలసీ బాండ్లు పొందుటకు 15-03-2013 వరకు అవకాశం యిచ్చి ఉన్నారు. కాబట్టి ప్రపోజలు ఫారము ఆ తేదిలలోపు సంబంధిత జిల్లా బీమా కార్యాలయమునకు సమర్పించి, పాలసీలు పొందగలరు.

ఇట్లు

**బీమా సంచాలకులు**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమాశాఖ**
**తిలక్ రోడ్, అబిడ్స్**
**హైదరాబాద్**